ఉచిత మెగా వైద్య శిబిరం.. డాక్టర్ బ్రహ్మానందరెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు పట్టణంలోని కుమ్మరమకట్ట సెంటర్‌లో ఉన్న బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో కొమరోలు మండలంలోని దద్దవాడ పంచాయతీ పరిధిలో గల గుంద్రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి 363 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. రోగులకు కావాల్సిన మందులను ఉచితంగా అందజేసినట్లు, ఆపరేషన్ అవసరమైన రోగులకు ఉచితంగా ఆపరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీర్ఘకాలిక జబ్బుతో బాధపడే వారికి ఆపరేషన్ అవసరము ఉన్నవారికి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలియజేశాను. ఆపరేషన్ సమయంలో వెహికల్ కూడా సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని చింతలపల్లె పంచాయతీ కసినపల్లె గ్రామంలో డాక్టర్ చిన్న నరసయ్య కసినపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వృద్ధుల ఆశ్రమం నందు కొమరోలు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం శరత్ బాబు సహకారంతో అక్కడ ఉన్న 25 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి తన మంచి మనసును చాటుకున్నారు. అదే విధంగా ఇంతటి మంచి కార్యక్రమము చేస్తున్న డాక్టర్ చిన్న నరసయ్యకు కోమరోలు మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్న నరసయ్య, గుర్రం. సమ్సోన, సీదర్ల.మోహన్, రమేష్ బుక్క, ఇల్లూరి జీవారత్నం పాల్గొన్నారు.

హెచ్ఐవి అంటే రోగం కాదు డాక్టర్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : హెచ్ఐవి ఎయిడ్స్ అంటు రోగం కాదని, ముందస్తు జాగ్రత్తలతో ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయవచ్చునని మార్కాపురం జిల్లా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హాండ్స్ ఆఫ్ కంఫాషన్ (హెచ్.ఓ.సి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నుండి ప్రారంభమైన ర్యాలీ కార్యక్రమం కంభం బస్టాండ్ సెంటర్ మీదుగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల వరకు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ (హెచ్.ఓ.సి.) ప్రాజెక్ట్ మేనేజర్ ఐజక్ బాబు మాట్లాడుతూ హెచ్.ఐ.వి./ ఎస్.టి.ఐ. సోకకుండా ముందు జాగ్రత్త చర్యలతో పాటు బాధితులకు అండగా నిలబడుతూ తగ్గించే మార్గాలను చూపిస్తూ జిల్లాలో 7 మండలాలలో తమ సంస్థ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ అంటువ్యాధులు కాదని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి బారిన పడకు ండా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్సఫ్ కంఫాషన్ సిబ్బంది పూర్ణకంటి తిరుమలయ్యతో పాటు ఏ.ఆర్.టి. సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, పోతురాజు, కోర్టు సిబ్బంది వలినాధ్, హాండ్స్ ఆఫ్ కంపాషన్ సిబ్బంది ఎయిడ్స్ బాధితులు పురప్రజలు పాల్గొనడం జరిగింది.

మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి ఒంగోలులో శుక్రవారం నిర్వహించారు కార్యక్రమానికి ప్రకాశం జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి పూలమాలల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా గుర్తింపు తెచ్చుకున్నారని నాటికి నేటికి చెరగని ముద్ర ప్రజల మనసులో ఉందని ఆయన అన్నారు.

18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : అర్హులందరికీ కల్పించాలని మండల తాసిల్దార్ కే.దాసు ఓ ప్రకటనలో కోరారు. జనవరి 5న తుది జాబితాను ప్రచురిస్తున్న సందర్భంలో కొత్త దర ఖాస్తులు స్వీకరణ, పరిశీలన పరిష్కారం తదితర విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో సమగ్రంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కొత్తగా అర్హులైన 18 సంవత్సరాల నుండి ప్రతి యువతీ యువకులు అందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు డిసెంబర్ 2,3వ తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పని సరిగా ఫామ్ - 6ను దరఖాస్తు దాఖలు చేసుకునేలా చర్యలు ఎందుకు బిఎల్‌వోలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తాసిల్దార్ ఆదేశించారు.

హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులురెడ్డి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల: పొదిలి మండలంలోని ఉప్పలపాడు పి.హెచ్.సిలో హెల్త్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నారు శ్రీనివాసులు రెడ్డి 54 శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు శుక్రవారం పొదిలిలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం కొంత అలసటగా ఉందని ప్రభుత్వాసుపత్రిలో సేద తీరే క్రమంలో ఒకసారిగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈయనకు భార్య రాజేశ్వరి కుమారుడు కుమార్తె ఉన్నారు. శ్రీనివాసులురెడ్డి మరణవార్త తెలుసుకున్న ఉప్పలపాడు వైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని విచారణ వ్యక్తం చేశారు. శ్రీనివాసులురెడ్డి మృతి పట్ల నివాళులర్పిం చారు. శ్రీనివాసులరెడ్డి మృతదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం స్వగ్రామమైన గజ్జల గ్రామానికి కొండకు తరలించారు.

సీఎం జగన్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మేనీ ఫెస్టోలో పొందుపరిచిన హామీలతో పాటు ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని నెరవేరుస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి ఆశీర్వదించాలని మండల కన్వీనర్ గంట రమణారెడ్డి తెలిపారు. అన్నారు. గురువారం మండలంలోని కాటకానీ పల్లి గ్రామంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, మరియు మండల కన్వీనర్ గంట రమణారెడ్డిలు మాట్లాడుతూ అనంతరం నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల పుస్తకాలను అందజేశారు. సర్పంచ్ పిక్కిలి కోటిలింగం, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, సొసైటీ అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, గంటవాని పల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్, కాసింపిన, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులను రాజులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులను అసైన్డ్‌మెంట్ పట్టాలు పంపిణీ
- వైయస్ జగన్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలో స్థానిక బిఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసైన్డ్ మెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిములపు సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద ప్రజల పక్షాన సాధక బాధలు తెలిసిన వ్యక్తిగా నిలబడ్డ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకపక్క ప్రజలను మోసం చేసి అధికారం కోసం మాయమాటలు చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పెత్తం దారులు ఒక పక్క ఉన్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి సాగుచేసుకొని జవనం సాగిస్తున్న పేద ప్రజల వ్యవసాయ భూములకు ఎటువంటి హక్కులు లేకుండా ఉన్న వారికి 20 సంవత్సరాలు దాటిన అసైన్డ్ మెంట్ భూములకు శాశ్విత భూహక్కు కల్పిస్తూ వారికి పూర్తి సర్వదికారం ఇచ్చి జగనన్న ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 7 విడతలలో లక్షల ఎకరాల అసైన్డ్ మెంట్ భూమిని పేద ప్రజలకు పంచారని ఆయన బాటలోనే తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 27 లక్షల ఎకరాల పైచిలుకు 15 లక్షల మంది పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. రైతులు వల్ల కాళ్ల మీద వారే నిలబడేటట్లు వారి ముఖంపై చిరునవ్వు చూడాలని రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటాదని మంచి ఆలోచనతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు సంబంధించి 20 సంవత్సరాలు దాటిన 1200 ఎకరా లకు శాశ్విత భూ హక్కు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన 274 తైవాను స్ప్రేర్లు, 148 పవర్ త్రిల్లర్స్ రైతులకు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్, పుల్లల చెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య, త్రిపురంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, జడ్పీటిసి విజయ్ భాస్కర్, చాలామరెడ్డి, సర్పంచి అరుణ భాయి, ఐదు మండలాల తహసీల్దార్లు కె రవీంద్రరెడ్డి, కె దాసు, వి కిరణ్, రామకృష్ణరెడ్డి, వేణుగోపాల్‌రావు, వైసీపీ మండల కన్వీనర్లు ఓబులరెడ్డి, పోలిరెడ్డి, రైతు సంఘం నాయకులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జబీవుల, వైసీపీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ వేణుగోపాలరావుకు సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెంలో జరిగిన అసైన్మెంట్ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో మండలంలో అత్యధికంగా పత్రాలు పంపిణీ చేసిన దోర్నాల తాసిల్దార్ వేణుగోపాల రావుకు దోర్నాల మండలం వైసీపీ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. శుక్రవారం ఎర్రగొండపాలెం స్థానిక అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో జరిగిన పట్టాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో దోర్నాల మండలలో 20 సంవత్సరాలకు పైగా భూములు కలిగిన అసైన్మెంట్ భూముల రైతులకు 1200 ఎకరాలు హక్కుపత్రాలు పంపిణీ. చేయటం జరిగింది. దోర్నాల మండలంలో 493 మంది లబ్ధిదారులకు, 1013.65 భూమి లబ్ధిదారులకు హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలియ జేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వేణుగోపాలకు వైసీపీ నాయకులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, యక్కంటి లింగారెడ్డి, పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం పీసీపల్లి మండలంలోని పెదఇర్లపాడు పంచాయతీ పరిధి లోని అన్నపరెడ్డి పల్లి గ్రామంలో పలువురు వడ్డే రాజులు వైకాపాని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రంలో నియోజకవర్గాల్లో కనీసం మండల స్థాయిలోనైనా అభివృద్ధి జరగలేదన్నారు. కల్లిబొల్లి మాటలతో మాయ చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా జరిగిందా అని ప్రశ్నించారు. పార్టీ హయాంలో వేసిన రోడ్లు మంచినీటి కుళాయిలు పక్కా గృహాలు తప్ప వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎక్కడైనా లబ్ధి జరిగిందా అని ప్రశ్నించారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చి నియంతలా వ్యవహరిస్తూ అన్ని వర్గాలకు ఉపాధి లేకుండా చేశారని ఆరోపించారు. రాబోయే 2024 ఎన్నికల్లో మళ్లీ మోసపోకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. మహాశక్తి పథకాలతో మహిళలకు చంద్రబాబు నాయుడు పథకాలను అందించనున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఓటర్ లిస్టుపై దృష్టి సారించాలి

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి కార్యకర్త ఓటర్ లిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శ్రీ దామచర్ల జనార్దన్ అధ్యక్షతన ఒంగోలు నగర డివిజన్ అధ్యక్షులు మరియు ఒంగోలు, కొత్తపట్నం మండలాల గ్రామ కమిటీ అధ్యక్షులతో సమావేశం అవడం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ 2,3 తారీకులలో ప్రతి బూత్‌లో బిఎల్ఓలు ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరుగుతున్నది, కావున మీ అందరు కూడా బూత్ ఇంచార్జి లతో కలిసి ఈ రెండు రోజులు ఓటరు వెరిఫికేషన్ లో పాల్గొని చేర్పులు, తీసివేతలు సరిచూసుకొని అందు బాటులో ఉండవలసిందిగా కోరారు. రాబోవు నాలుగు నెలలు ప్రతి ఒక్కరు కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకురావడానికి మీ అందరూ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్ర మంలో కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, పోలవరపు వెంకటరామయ్య, నల్లమోతు బాలగంగాధర్, జంపాన్ని రామ చంద్ర గౌడ్, బండారు మదన్, షేక్ కపిల్ భాష, పి వెంకటేశ్వర రెడ్డి, జూటూరు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనడం జరిగినది.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హనుమంతునిపాడు మండల నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండలం పరిధిలోనే ఉన్న వీరరాంపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించి వారికి కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదారులకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.లలిత వివిధ శాఖల అధికారులు, జీవీ కృష్ణారావు లబ్ధిదారులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.

కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాకల విద్యార్థినికి కాంస్యపతకం

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీల్లో పాకల విద్యార్థిని కాంస్య పతకం సాధించి నట్లు ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలు చిత్తూరు జిల్లా, చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగగా ప్రకాశం జిల్లా తృతీయ స్థానాన్ని సాధించింది. ప్రకాశం జట్టులో పాకల విద్యార్థిని కె.త్రిగుణ అద్భుత ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మెడల్ సాధించిన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మొగులూరు పల్లె గ్రామం వద్ద తెల్ల రాయితో వస్తున్న టర్బో లారీ ఎదురుగా వస్తున్న వాహనాన్ని సైడ్ ఇవ్వబోయి మార్జిన్ దిగటంతో పూర్తిగా లారీ వరిగి పోయింది. దీంతో ఈ ప్రమాదం తృటిలో తప్పిపోయింది. భారీ వాహనాలు పగలు అనుమతి లేకపోయినా ఇష్టారాజ్యంగా తిరుగుతూ ఉండటంతో ఇట్టు వాహనదారులకు ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు చొరవ చూపి భారీ వాహనాల్లో వస్తున్నటువంటి లోడులను రాత్రి సమయంలో అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

విద్యుత్ షాకుతో గేద మృతి

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలం లోని గన్నవరం గ్రామంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గన్నవరం గ్రామంలో నడి ఊరిలో ట్రాన్స్‌ఫారమ్ క్రింద ఉండటం, దాని చుట్టూ రక్షణ ఏర్పాటు చేయక పోవడంతో గేద మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు గతంలో కూడా ఇదే ప్రదేశం లో గేదె మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని ఎన్నిసార్లు అధికారులను మొరపెట్టుకున్న విద్యుత్ అధికారులు స్పందించకపోవడం దారుణంగా ఉందని అన్నారు. గేదె చనిపోయిన యజమాని లబోదిబో ప్రతిసారి ఇదేవిధంగా జరిగితే మేము ఎలా ఉండాలని వాపోతున్నారు.

రైతులకు అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు ఉచిత పంతల బీమా పథకము, మొదలగు వాటిపై స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి ఈ జవహర్‌లాల్ నాయక్ శుక్రవారం వ్యవసాయ మండల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా గ్రామ వ్యవసాయ సలహా మండలి సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవ హర్ లాల్ నాయక్ మాట్లాడు తూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదుల ద్వారా ఎరువులు, ఉచిత పంటల భీమా పథకం, కౌలు రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు, ప్రకృతి వ్యవసాయం,డ్రిప్, పథకాల గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు. విశ్వనాథ్, ఆనందరవు, రైతులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం మహా సభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ఏపీ రైతు సంఘం మార్కాపురం నియోజకవర్గ మహా సభలు ఈ నెల 18తేదిన కొనకనమిట్ల మండలంలో జరుగుతాయని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు పి. కొండయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలలోని రైతులు ఈ సభలకు హాజరు అయ్యేలా చూడాలన్నారు. గ్రామ కమిటీల ను ఏర్పాటు, సభ్యత్వ నమోదు విధిగా చేయాలనీ కోరారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కాపురం డివిజను ను కరవు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య, నాయకులు కోటేశ్వరరావు, వీరయ్య,వెంకటకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : అన్ని గ్రామాల సచివాల యాల్లో భూములను రిజిస్ట్రేషన్ చేసుకుని వెసులుబాటును ప్రభుత్వం కల్పించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం. బాలు నాయక్ తెలిపారు. భూములను రీ సర్వే భూములను తొలుతగా రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సచివాలయాల ఉద్యోగుల్లో జవాబు దారితనాన్ని తీసుకొచ్చేందుకు సమాచార హక్కు చట్టాన్ని అమలు చేస్తోందని ఆయన అన్నారు.

ప్రజలు పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

బిబి. ఎస్సై జి కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామాల్లో ప్రజలు పోలీస్ సేవలను వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై జి కోటయ్య తెలిపారు. పలు గ్రామాలను సందర్శిం చి ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు పోలీస్ సేవలను అవగాహన పరుచుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృశ్య గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయాలలో ఆరుబయట నిద్రించేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు. ఇళ్లకు తాళాలు పటిష్టంగా ఉండే టట్లు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో ఆరు బయట నిద్రించే మహిళలు విలువైన బంగారు ఆభరణాలు ఒంటిపై ధరించి నిద్రించ కూడదని అన్నారు. ముఖ్యంగా ఇంటి నుండి విహారయాత్రలకు వివాహ శుభకార్యాలకు బంధు వుల ఊర్లకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు తెలియపరచాలని అన్నారు. అదేవిధంగా విలువైన వస్తువులు బ్యాంకులో లాకర్స్ నందు భద్రపరుచుకోవాలని కోరారు ముఖ్యంగా మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు నిషేధిత పదార్థాలైన సారా అమ్మకాలు గంజాయి తయారీ లాంటి దుశ్చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని సమాచారం అందిం చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో భాగంగా పోలీసులతో మమేకమై స్నేహభావంతో మెలగాలని ఆకాంక్షించారు. మీ గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక ఎస్సై మొబైల్ నెంబర్ 9121102213 కు లేదా 100 కి సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు



ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక వైయస్ఆర్ క్రాంతి పథం కార్యాలయములో శుక్రవారం జండర్ ఆదారిత హింస వ్యతిరేక ప్రచార కార్యక్రమము మొదటి వారం ముగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మహిళలపై జరుగుచున్న అగయిత్యాలపై ప్రతి ఒక్కరు స్పందించి ధైర్యంగా ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని అదేవిధంగా పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ నిషేదం పరిహార చట్టం 2013 నియమాలు ఎలా తెలుసుకోవాలి ఎవరిని సంప్రదించాలో వివరించారు. రెండవ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ బడి మాని వేసిన పిల్లలను దగ్గరలోని పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులు చిన్నతనం నుండే పిల్లల్ని క్రమ శిక్షణతో పెంచాలని తెలియజేశారు. ఎపి యం జి.సత్యానందం మాట్లాడుతూ బాల్య వివా హాలు నిషేదించడం రక్తహీనత నుండి బయట పడుటకు పౌష్టిక ఆహారంతో పాటు సమతూల్యం కలిగిన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. స్త్రీనిధి మేనేజర్ సంపత్ సీసీలు, సభ్యులు పాల్గొన్నారు.

18న రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

రైతు సంఘం ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఈ నెల 18న కొనకనమిట్లలోజరగనున్న నియోజకవర్గ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘంమహాసభలను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాస్ మార్కాపురం సీపీఐ ఇన్‌ఛార్జ్ అన్యానా శ్రయాలు పిలుపునిచ్చారు శుక్రవారం రాత్రి మండలంలోని మంగాపురంలో జరిగిన సీపీఐ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమ లో రైతు సంఘం అధ్యక్షులు పివి కొండయ్య సీపీఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు నాయకులు వెంకటనారాయణరెడ్డి తిరుపాల్రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారిణిని అభినందించిన ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : నవంబర్ 19 నుండి 26 వరకు భోపాల్ (మధ్యప్రదేశ్)లో జరిగిన 66వ జాతీయ 10 మీటర్ షూటింగ్ (పిస్టల్) జూనియర్ మిక్సడ్ టీం విభాగంలో కాంస్య పతాకాన్ని సాధించిన కొత్తపట్నం మండలం, రంగాయపాలెం గ్రామానికి చెందిన ద్వారం ప్రణవి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మల్లికగర్గ్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా జాతీయ గ్రూప్ టీంకి సెలెక్ట్ అవడం మరియు గోవాలో జరిగిన 37 వ నేషనల్ గేమ్స్ లో ఆల్ ఓవర్ ఇండియాలో 11 వ స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బ్రాంజ్ మెడల్ సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జా తీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అభిప్రాయ పద్దారు. ఈ కార్యక్రమంలో ప్రణవి తల్లిదండ్రులు జాలిరెడ్డి, ప్రగతి, షూటింగ్ జిల్లా సెక్రటరీ ఖాదర్ వలీ మరియు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళకు నగదు అందజేత

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని కోనేటి వీధిలో నివాసముంటున్న మతిస్థిమితం లేని దొంత. రంగ లక్ష్మమ్మ గురువారం రాత్రి మరణించింది. రంగ లక్ష్మమ్మ మట్టి ఖర్చులకు గాను శుక్రవారం వైయస్సార్ భీమా పథకంలో భాగంగా, 10000/-నగదును కంభం గ్రామ పంచాయతీ సర్పంచ్ పల్నాటి. బోడయ్య, ఉపసర్పంచ్ సయ్యద్. ఖాసిం,ఎంపీటీసి -3 ఇమ్మడి. నాగరాజు ల చేతుల మీదుగా నామిని ఐన దొంత.వెంకట నాగ రవీంద్రకు నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిదేవరశెట్టి. బ్రహ్మయ్య, వీఆర్వో వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్.రబ్బాని, వెల్ఫేర్ అసిస్టెంట్ సయ్యద్. రహంతుల్లా,వాలంటీర్ మొఘల్.రసూల్ బేగ్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : తెలుగుదేశం పార్టీ అధికారంలో కొస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని మార్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలం లోని మునగపాడు వద్దిమడుగు గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఈ సందర్భంగా కందుల మాట్లాడారు 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలపై మహిళలకు వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు నెలకు 1500 రూపాయలు రైతన్నలకు ఏడాదికి 20 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఏం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ మాజీ వెలుగొండ చైర్మన్ కాశిరెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు అంకాల రోశయ్య కాటమరాజు దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తాకిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి భీమాంజనేయరెడ్డి ఆయా గ్రామాల నాయకులు త్రిపురాంతకుడు సుబ్బారావు శంకర్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల పై మంచు ప్రభావం అధికం

జాగ్రతలు పాటించండి

రోడ్డు సేఫ్టీ తనిఖీల్లో డ్రైవర్లకు సూచించిన ఆర్టీవో అమర్ నాయక్

విశాలాంధ్ర-మార్కాపురం : రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో భాగంగా రవాణా శాఖ తరపున వాహన డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి అమర్ నాయక్ మాట్లాడుతూ డిసెంబర్ నెల నుండి జనవరి నెల వరకు మంచు ప్రభావం అధికంగా ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు వాహనం నడిపే సమయంలో ఎంతో జాగ్రత్తతో ఉండాలని డ్రైవర్లకు సూచించారు. గమ్యానికి చేరాలని ఆత్రుతతో మంచును దాటుకుంటూ వేగంగా వెళ్లాలనుకునే వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని అన్నారు. మంచు ప్రభావం ఎక్కువగా ఉంటే వాహనాలను కొద్దిసేపు ఆపుకోవాలని సూచించారు. ముఖ్యంగా తెల్లవారు జామున మంచు ఎక్కువగా ఉంటుందని అదే సమయంలో నిద్ర మత్తు కూడా ఉంటుందని అన్నారు. ఆ సమయంలో సిగ్నల్ లైటు వేసుకోవడం ద్వారా మనతోపాటు ఎదురుగా వస్తున్న వాహనాలకు కూడా ఎంతో సేఫ్టీ ఉంటుందని రవాణా శాఖ అధికారి అమర నాయక్ అన్నారు. ప్రతి ఒక్క వాహనచోదకుడు నిదానంగా మరియు మద్యం మత్తు పదార్థాలు సేవించకుండా, మోటార్ సైకిళ్ళు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ వాహనాన్ని కండిషన్ సరిచూసుకొని తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించినారు. బస్సు డ్రైవర్లు ప్రయాణికులను తమ గమ్య స్థానాన్ని క్షేమంగా చేర్చాలని మరియు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ గమ్యస్థానాన్ని చేరాలని ఆర్టీవో అమర్ నాయక్ అన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యమ్.మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన చోదకులు అతివేగంగా వాహనం నడప రాదని వాహనం యొక్క రికార్డ్సు సక్రమంగా ఉన్నాయా లేదో సరిచూసుకోవాలని, ఓవర్ లోడింగ్ చేయకూడదని సూచించారు. వాహన డ్రైవర్లు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

- ప్రకాశం - నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం
- జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- మత్స్యకారులు వేటకి వెళ్లొద్దని ఆదేశాలు
- రెడ్ అలర్ట్ జారీ
- కలెక్టరేట్లు కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో ఒంగోలు : మిచౌంగ్ తుఫాను ప్రభావం జిల్లా పైనా ఉంటుందనే ప్రాథమిక అంచనాల దృష్ట్యా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం మొత్తం సిద్దంగా ఉండాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ అంశంపై శుక్రవారం సాయంత్రం ఆయన సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు ఈ తుఫాను గురించి రైతులకు తెలియజేసి పంటలను జాగ్రత్త చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులకు స్పష్టం చేశారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తీర ప్రాంత గ్రామాల లోని తుఫాను షెల్టర్ కేంద్రాలను నిర్వహణలోకి తీసుకువచ్చేలా శనివారం ఉదయం నుంచే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్తు, రవాణా వ్యవస్థకు ఇబ్బంది లేకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా పారిశుద్ధ్య కార్మికులను అప్రమత్తం చేయాలని సంబంధిత శాఖ లకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కేంద్రంలోనూ, మండల కేంద్రాల్లోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా నెట్వర్క్ ఆపరేటర్లతో శనివారం ఉదయమే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఒంగోలు ఆర్డీవోను ఆదేశించారు. ఉద్యోగులెవరికీ సెలవులు ఇవ్వరాదన్నారు. జిల్లా స్థాయిలో 1077 కాల్ సెంటర్‌ను శనివారం ఉదయం నుంచే అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలు కూడా అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్.కె. శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీ చంద్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీ.ఎం.హెచ్.ఓ.రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణి, ఆర్.అండ్.బీ.ఎస్.ఈ. దేవానందం, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఏ.పీ.సీ.పీ.డీ.సీ.ఎల్.ఎస్. ఈ. సత్యనారాయణ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయంలోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాల ఉచ్చులో యువత చిక్కుకోవద్దు : డీఎస్పీ రామరాజు

విశాలాంధ్ర-కనిగిరి : యువత సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకోవద్దని, మత్తు పదార్థా లకు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని కనిగిరి డీఎస్పీ రామరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు ఏబీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థిని,విద్యార్థులకు డ్రగ్స్ వల్ల నష్టాలు,రాగ్గింగ్,ఈవ్ టీజింగ్,దిశా యాప్,రోడ్ యాక్సిడెంట్లు సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ రామరాజు మాట్లాడుతూ ఉపాధ్యా యుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి తమ భవిష్యతుని తీర్చిదిద్దుకోవాలని కొరారు. కొంతమంది యువత తక్కువ వయసులోనే చెడు మార్గాలను అనుసరించి నేరాలు చేస్తున్నారని చెప్పారు. చెడు అలవాట్లకు బానిసలూ కావద్దని ఈ విషయాన్నీ ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రేమ పేరుతో మోసం చేసే వారి నుంచి దూరంగా ఉండాలన్నారు. అమ్మాయిలను ఇవ్ టీజింగ్ చేయరాద న్నారు. సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై కే మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తలకు హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. విద్యార్థులకు దిశ యాప్, యాక్సిడెంట్లు నియంత్రించేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరు భావిభారత పౌరుల్లాగా బాధ్యతగా మెలగాలన్నారు. లోన్ యాప్ ద్వారా సైబర్ క్రైమ్ వారిపట్ల ప్రమాదంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ ఇంజనీరింగ్ విద్యా సంస్థల అధినేత ఆవుల బస్సు రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మేకా శశిరేఖమ్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : సీపీఐ నాయకురాలు మేకా శశిరేఖమ్మ జయంతి వేడుకలు సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీనివాసనగర్ గ్రామంలో జరిగింది. ముందుగా వచ్చిన సీపీఐ నాయకులు శశిరేఖమ్మ చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పిం చారు. అక్కడికి వచ్చిన నాయకులు శశిరేఖమ్మ చేసిన సేవలను కొనియాడారు. గ్రామ స్థులు మాట్లాడుతూ శశి రేఖమ్మ తమ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి అంటూ ఆమెను గుర్తు చేసుకొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య కాలంలో తన భర్తను కోల్పోయిన పట్టు వదల కుండా ఉద్యమాలలో పాల్గొన్న వీర మహిళ అని కొనియాడారు. జమీందారు విధానం, తెలం గాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆపటి కాలంలో రాత్రి పూట ప్రజలకు విద్య నేర్పించారని, సంపూర్ణ అక్షరాస్యత ఆమె లక్ష్యమని అన్నారు. శ్రీనివాస నగర్ అబివృద్ధికి ఎక్కువగా పటు పడిందంటు అయన అన్నారు. పిల్లలకు బడికి పంపడంలో, ఊరికి కరెంట్, వ్యవసాయ అభివృద్ధికి వెన్నెముక అంటూ ఆమెను కొనియాడారు. ప్రతి ఒక చిన్నారి ఆమెను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి అమెలా ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రాథమిక పాటశాలలో పిల్లలు కొన్ని రోజుల క్రితం అటల పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన చిన్నారి విజేతలకు వచ్చిన నాయ కుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ప్రకాశం జిల్లా రైతు సంఘం నాయకులు హనుమారెడ్డి, పల్నాడు జిల్లా రైతు సంఘం నాయకులు రాము, నియోజక కార్యదర్శి కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు చెన్నయ్య, మండల కార్యదర్శులు రామయ్య, పూర్ణ చందర్‌రావు, నాయకులు పాటశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని కోటగడ్డవీధి నందు గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దే సందర్భంగా ప్యానల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగినది. డాక్టర్.యస్.కె. మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన రోగనిరోధకశక్తిని క్షీణింపచేయటం ద్వారా వచ్చే సమయానుకూల వ్యాధుల లక్షణాల సముదాయాన్నే ఎయిడ్స్ అనవచ్చని తెలిపారు.1981 లో మొట్టమొదటి సారిగా అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో బయటపడి ప్రపంచ దేశాలంతా ఎయిడ్స్ విస్తరించిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎయిడ్స్ వైరస్ లక్షణాలను, వ్యాధికి కారణమవుతున్న విధానాన్ని పరిశీలించి హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్స్ వైరస్ అని పేరు పెట్టారని,దీన్నే హెచ్.ఐ. వి. గా పిలుస్తున్నారని తెలిపారు. ఈ వైరస్ స్వలింగ సంపర్కం ద్వారా, వ్యభిచారం ద్వారా, ఎయిడ్స్ రోగులు వాడిన టూత్ బ్రష్ ల ద్వారా, రేజర్లు మరొకరు వాడటం ద్వారా వస్తుందని తెలిపారు. ఎలీసా పరిక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధికి అన్ని రకాల మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. యు.ఉమామహేశ్వరి, డాక్టర్. జుబేద్, ప్యానల్ న్యాయవాదులు కె.రవిప్రకాష్ బాబు, సి.హెచ్. పోలయ్య, ఎం.పిచ్చయ్య యాదవ్, న్యాయవాది వి.వి.ఎన్. సుధీరకుమార్, పార లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, ఏన్ఎంలు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్స్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య వనభోజనాలను అడ్డుకున్న వెల్లంపల్లి శ్రీనివాస్ చర్యలు దుర్మార్గం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి వాణిజ్య విభాగం నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఆర్యవైశ్యుల వనభోజనాలు అడ్డుకోవటం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ది దుర్మార్గమైన చర్య అని టిడిపి వాణిజ్య విభాగం నాయకులు ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగము నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. బెజవాడలో ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన అడ్డుకున్న మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చర్యలను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నాయకులు ఖండించారు. జిల్లా కమిటీ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బెజవాడలో జరిగే ఆర్యవైశ్యుల పవిత్ర కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆగిపోవడానికి కారణం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అని అన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ వన సమారాధన కార్యక్రమం గత కొన్నేల్లుగా బెజవాడలో నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఈ ఏడాది కూడా కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కార్యక్రమం ఆగిపోయింది. రాజకీయ కారణాలతో సొంత సామాజిక వర్గాలకు చెందిన భారీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ జరగనివ్వలేదు. ఈ సంవత్సరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్యభాగ అధ్యక్షులు దుండి రాకేష్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన సభ నిర్వహిస్తున్నట్లు తెలిసి తట్టుకోలేక పోలీసులను అడ్డుపెట్టుకొని కార్యక్రమాన్ని జరగనివ్వలేదని అన్నారు. ఆర్యవైశ్యుల పెద్దలకు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావద్దని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆంక్షలు పెడుతున్నారన్నారు.తన నియోజకవర్గంలో ఈ కార్యక్రమం జరుగుతుంటే తన ప్రాధాన్యత ఎక్కడ తగ్గుతుందోనని అక్కస్సుతో సభ జరగనివ్వలేదు.ప్రతి సంవత్సరం జరిగే కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని కూడా రాజకీయ రంగు పులవటం ఈ వైసిపి నాయకులకే చెల్లుతుంది. ఈ సమావేశ కార్యక్రమంలో ఒంగోలు టౌన్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పల్లపోతు దుర్గాప్రసాద్ (నాని), 26వ డివిజన్ అధ్యక్షులు చీదెళ్ల ఉమామహేశ్వరరావు, 24వ డివిజన్ అధ్యక్షులు వలివేటి పవన్ కుమార్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

గ్రామాలలో క్రీడాకారులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించడానికి చేపట్టిన ఆడుదాం ఆంధ్రప్రదేశ్ క్రీడా పోటీలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయనీ ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఏపిఎం ఉపాధి హామీ ఏపీవో వారి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుకుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ఐదు దశల్లో పోటీలను నిర్వహించనున్నారని ప్రతి దశలో క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడంతోపాటు విజేతలకు మేమంటోలు, సర్టిఫికెట్లు, నగదు పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు పైబడిన బాల, బాలికలందరినీ భాగస్వామ్యం చేసేందుకు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రికెట్, వాలీబాల్, కోకో, బ్యాట్మింటన్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది కలిసి గ్రామాల్లో ఉత్సవ వంతులైన 18 సంవత్సరాల పైబడిన వారిని గుర్తించి పేర్లు నమోదు చేయాలన్నారు ఈనెల 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని అధికారులను సంప్రదించి పేరు నమోదు చేయించుకోవాల్సిందిగా తెలి పారు. ఈ నెల 15వ తేదీ నుండి గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి నియోజకవర్గస్థాయి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లాస్థాయి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఉపాధి హామీ ఎపిఓ, వెలుగు ఏపిఎం, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, వెలుగు సీసీలు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని ఎల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం తరపున కంజ్యుమర్ క్లబ్ వారు వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రధానపాధ్యాయులు వి.వి. రామక్రిష్ణ మాట్లాడుతూ, వినియోగదారులు అంటే ఎవరు, సమాజంలో వస్తు, సేవల వినియోగంలో హక్కుల ప్రాధాన్యతను వివరించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ఓ.సీహెచ్. నరసింహులు మాట్లాడుతూకొనే ప్రతి వస్తువుకి తప్పనిసరిగా రసీదుగా తీసుకో వాలని తెలిపారు. పంట గ్యాస్ సిలిండర్ తీసుకొనేటపుడు వాటి పై వున్న నంబర్ కోడ్స్ జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. వినియోగ దారుల హక్కుల చట్టం అందరికి అవగాహన కలిగించారు.

ప్రజా సేవలో మాగుంట కుటుంబం

- మాజీ ఎంపీ సుబ్బరామిరెడ్డికి ఘన నివాళి
- ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు
- వర్థంతి కార్యక్రమం పలువురు ప్రముఖులు హాజరు

విశాలాంధ్ర-ఒంగోలు : లోక్ సభ మాజీ సభ్యులు మా గుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లా కేంద్రమైన ఒంగోలులో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక రామ్ నగర్‌లోని మాగుంట కార్యాలయంలో సుబ్బరామిరెడ్డి చిత్రపటా నికి ఎంపీ బాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి దంపతులుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెల్లూరు బస్టాండ్ రైల్వే స్టేషన్ రోడ్డు అద్దంకి బస్టాండ్ గాంధీ రోడ్డు ఉన్న కాంతి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పివిఆర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవి సమ్మేళనానికి అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. పలువురు కవులు పాల్గొన్నారు. అంతకుముందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. ఒంగోలు పట్టణంలోని అనేకమంది పేదలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందించేందుకు సిఫార్సులు చేశారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్న సుబ్బరామిరెడ్డి ప్రజల మనిషిని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అన్నారు. కుటుంబం ఎప్పుడు ప్రజలతోనే మమేకమై ఉంటుందన్నారు. వారికి సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మార్చలేని కుటుంబం బాగుంటదని తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఆ కుటుంబం ప్రజా సేవకు అంకితమైందన్నారు. సుబ్బారామిరెడ్డి ఆశయాలను ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ మలిక గర్గ్, మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు, సంతనూతలపాడు శాసన సభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో పాటు కుప్పం ప్రసాద్, డి.ఎస్.పి నారాయణరెడ్డి, స్టేట్ అడ్వైజర్ కోఆపరేషన్ మరియు మార్కెటింగ్ మెంబర్ బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు ఈదర సత్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, వైఎస్ఆర్సీపీ నాయకులు ఆత్తకూరి బ్రహ్మయ్య, గొర్రెపాటి శ్రీనివాసరావు, తాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు పరిశీలిన వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కృష్ణంశెట్టి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో రబీకి సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కృష్ణంశెట్టిపల్లి-2 రైతు భరోసా కేంద్రం లో నిర్వహించిన గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొని రైతులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. 2023-24 రబీ సీజన్‌కి సంబం దించి ఈ-పంట నమోదు ప్రారంభమైందని కావున ప్రతి ఒక్క రైతు రబీలో వేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ-పంట నమోదు చేపించుకుంటేనే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్పుట్ సబ్సిడీ, పంట ఇన్సూరెన్స్,సున్నా వడ్డీ మొదలైనవి వర్తిస్తాయని తెలిపారు. రైతులు ఎవరైనా ధాన్యాన్ని ఆరపెట్టుకోవాలంటే వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉచితంగా ధాన్యాన్ని ఆర పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్ బి కె సిబ్బంది సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

మోటుమాల, పాదర్తిలలో అభిజిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రధాన మంత్రి అభిజిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని కొత్త పట్నం మండలము మోటు మాల.పాద ర్తి గ్రామాలలో పేద. బడుగు. బలహీన. వర్గాల సంక్షేమము, అభివృద్ధి గురించి స్థానిక ప్రజా ప్రతినిధులు. అధికారులతో పాల్గొనటం జరిగింది. ఈ సందర్భముగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యదవ్ మాట్లడుతూ కేంద్రములో బీజేపీ ప్రభుత్వము పేదల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలునిధులు రాష్ట్రానికి పంపిస్తే రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరుతో దుర్వినియోగం చేస్తున్న దని విమర్శించినా రు. తదుపరి బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లడుతూ ప్రధానమంత్రి 17రకాల సంక్షేమ పథకాలను దేశములో ప్రవేశపెట్టి నారూ అని పేదలు పథకాల గురించి తెలుసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమములో కొత్తపట్నం మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం. తోగంటి శ్రీనివాస్ రావు. పువ్వాడ దామోదర్, రాంబాబు, పేట్లూరీ ప్రసాదరావు, సీరీస్, మిరియం శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-కొమరోలు : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండ్రెడ్డిపల్లె గ్రామంలో జరిగింది.ఆయన ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోని అంశాలను మహిళలకు,ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో మాట్లడుతూ నాడు తెలుగుదేశం హయాంలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని, నూర్బాషాల అభివృద్ధికి చేయూతనిచ్చిన ప్రభుత్వం తెలుగు దేశంపార్టీ, దుల్హన్ పథకం ద్వారా పేదింటి ఆడపడుచులకు రూ.50 వేలు అందించామని,మండల కేంద్రాల్లో షాదీ ఖానాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రారంభించటం జరిగిందని, పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ తోఫా, మైనార్టీల అభ్యున్నతి కోసం సబ్సిడీ రుణాలు, మసీదుల అభివృద్ధికి నిధుల మంజూరు, మౌలానాలకు, ఇమామ్ లకు గౌరవ వేతనాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి సంక్షేమానికి తోడ్పాటును అందించిన ఘనత చంద్రబాబు నాయుడు ఘనతేనని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్,ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి,స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు బిజ్జం వెంకటరామిరెడ్డి,నియోజకవర్గ రైతు అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి,గోడి ఓబుల్ రెడ్డి,బీసీ నాయకులు కుసుమాల మహానంది యాదవ్, నంది శ్రీను, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి అనప వీరశేఖర్, దూదేకుల రంతూ, నాగూర్, దస్తగిరి, షరీఫ్, నరసింహులు, కాశయ్య, బ్రహ్మం (కిట్టు), ఖాసీం, గులాంగోవింద్, జమాల్, చిన్న కాశయ్య, చిన్న జమాల్, బ్రహ్మానందరెడ్డి, పందనబోయిన భూపాల్ యాదవ్, టీడీపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ కోసం స్పెషల్ క్యాంపెయిన్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఓటర్ల జాబితా సవరణ కోసం ఈ నెల 2 మరియు 3వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నందున బి.ఎల్.ఓ.లందరూ కచ్చితంగా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ విధులలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ.) శ్రీ. ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెక్టార్ ఆఫీసర్ల నియామకం, అనామలీస్, 18-19 ఏళ్ల వారిని ఓటర్లుగా చేర్చడం వంటి అంశాలపై ఆయన జిల్లాల వారీగా సమీక్షించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్తో పాటు జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.